ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
Bullet Edition
ఆదివారం 1 ఫిబ్రవరి 2026 www.prajaswaramdailly.com 2 PM

# జీఎస్టీ వసూళ్లు రూ.1.93 లక్షల కోట్లు

న్యూఢిల్లీ, ప్రజాస్వరం

దేశంలో వస్తు, సేవల పన్ను వసూళ్లు లో స్వల్ప వృద్ధి నమోదైంది. జనవరి నెలలో స్థూలంగా రూ.1.93 లక్షల కోట్లు వసూలయ్యాయి. గతేడాది ఇదే నెలలో రూ.1.82 లక్షల కోట్లు వసూలైన సంగతి తెలిసిందే. అప్పటితో పోల్చుకుంటే 6.2 శాతం వృద్ధి కనిపించింది. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.






## లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ, ప్రజాస్వరం

2026–27 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం ఆదివారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది ఉదయం 11 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బడ్జెట్‌ను లోక్‌సభకు సమర్పించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆదివారం వారికపద్దును ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి. బడ్జెట్‌కు ముందు తన బృందంతో కలిసి నిర్మలాసీతారామన్ రాష్ట్రపతి భవన్‌కు చేరుకుని ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్మును కలిశారు. రాష్ట్రపతికి బడ్జెట్ పత్రాలు అందజేశారు. సంప్రదాయాన్ని అనుసరిస్తూ మంత్రికి రాష్ట్రపతి మిఠాయి తినిపించారు. అనంతరం బడ్జెట్‌కు క్యాబినెట్ ఆమోదం తెలపడంతో.. ఉదయం 11 గంటలకు మంత్రి లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెట్టారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ''పవిత్ర మాఘపౌర్ణిమ రోజున బడ్జెట్ తీసుకువస్తున్నాం. కర్తవ్య భవన్‌లో రూపొందించిన మూడో బడ్జెట్ ఇది. రైతులు, దళిత, గిరిజన సమూహాలకు అభివృద్ధి ఫలాలు చేరాలి'' అని ఆమె పేర్కొన్నారు.

**తొమ్మిదోసారి**

నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇది తొమ్మిదోసారి. ఇప్పటివరకూ మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ అత్యధికంగా 10 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. అయితే ఆయన వరుసగా ప్రవేశపెట్టలేదు. వేర్వేరు సమయాల్లో అందించారు. మాజీ ఆర్థిక మంత్రి పి.చిదంబరం మొత్తం 9 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారు.

# బడ్జెట్‌లో ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్లు



**జాబితాలో హైదరాబాద్**

ఢిల్లీ, ప్రజాస్వరం

వార్షిక బడ్జెట్ లో ఏడు నగరాల మధ్య హైస్పీడ్ రైల్ కారిడార్లను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల కీలక ప్రకటన చేశారు. ముంబయి–పుణె, పుణె–హైదరాబాద్ , హైదరాబాద్ –బెంగళూరు, హైదరాబాద్ –చెన్నై, ఢిల్లీ–వారణాసి, వారణాసి–సిలిగుడి, చెన్నై–బెంగళూరు మధ్య ఏడు కారిడార్లను ప్రకటించారు. మౌలిక సదుపాయాల కల్పనకు రూ.12.2 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గతేడాది రూ.11.2 లక్షల కోట్లు కేటాయించగా.. ఈసారి స్వల్పంగా పెంచారు. దేశ మౌలికసదుపాయాల కల్పన గురించి మాట్లాడుతూ.. ఈ కారిడార్ల గురించి సీతారామన్ వెల్లడించారు. వీటిద్వారా ప్రధాన ఆర్థిక, సాంస్కృతిక కేంద్రాల మధ్య అనుసంధానం పెరుగుతుందని చెప్పారు. సుదూర ప్రయాణాల విషయంలో పర్యావరణహితమైన రవాణా వ్యవస్థగా ఈ కారిడార్లు మారుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇవి ప్రయాణ సమయాన్ని కుదిస్తాయని, రోడ్డు మార్గం, ఇప్పటికే ఉన్న రైలు నెట్ వర్క్ లో రద్దీని తగ్గిస్తాయని పేర్కొన్నారు.

## పెరిగేవి.. తగ్గేవి ఇవే

**పెరిగేవి:** విదేశీ మద్యం, లగ్జరీ వాచ్‌లు
**తగ్గేవి:** క్యాన్సర్ ఔషధాలు, డయాబెటిక్ మందులు, ఈవీ బ్యాటరీలు, సోనాల్ ప్యానల్స్, విదేశీ యాత్రలపై పన్ను, మైక్రో అవెన్స్, విదేశీ విద్య, చెప్పులు, ఎయిర్ క్రాఫ్ట్ విడిభాగాలు. వీటితో పాటు దేశీయంగా తయారయ్యే మొబైల్స్, ట్యాబ్లెట్.

## సౌమ్య కుటుంబానికి రూ.కోటి ఆర్థిక సాయం

హైదరాబాద్, ప్రజాస్వరం



ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. రూ.కోటి నగదు, ఆమె కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గంజాయి ముఠాను పట్టుకునేందుకు యత్నించగా సౌమ్యను వాహనంతో ఢీకొట్టిన విషయం విదితమే. హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య (25) చికిత్స పొందుతూ చనిపోయింది.

## వివిధ రంగాలకు నిధుల కేటాయింపులు




రవాణా రంగానికి అత్యధికంగా రూ.5,98,520 కోట్లు. గ్రామీణాభివృద్ధికి రూ.2,73,108 కోట్లు, రక్షణ రంగానికి రూ.5,04,585 కోట్లు. హోం వ్యవహారాలకు రూ.2,55,734 కోట్లు, వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలకు రూ.1,62,671 కోట్లు. విద్య శాఖకు రూ.1,39,309 కోట్లు, సామాజిక సంక్షేమానికి రూ.1,09,025 కోట్లు, ఆరోగ్య రంగానికి రూ.1,04,599 కోట్లు. పట్టణాభివృద్ధికి రూ.85,522 కోట్లు, ఐటీ మరియు టెలికాం రంగానికి రూ.74,560 కోట్లు, వాణిజ్య మరియు పరిశ్రమల శాఖకు రూ.70,206 కోట్లు. శాస్త్రీయ విభాగాలకు రూ.55,756 కోట్లు, పన్నుల పరిపాలనకు రూ. 45,500 కోట్లు, విదేశాంగ వ్యవహారాలకు రూ.22,119 కోట్లు, ఆర్థిక శాఖకు రూ. 20,649 కోట్లు. ఉత్తర తూర్పు రాష్ట్రాల అభివృద్ధికి రూ. 6,812 కోట్లు ప్రత్యేకంగా కేటాయించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

## నందినగర్ నివాసానికి చేరుకున్న కేసీఆర్

హైదరాబాద్, ప్రజాస్వరం

నందినగర్‌లోని నివాసానికి కేసీఆర్ చేరుకున్నారు. కేసీఆర్ వాహనాన్ని మాత్రమే నివాసంలోనికి పోలీసులు అనుమతించారు. ఇప్పటికే కేటీఆర్, హరీశ్‌రావు నందినగర్ నివాసంలోనే ఉన్నారు. నందినగర్‌లోని నివాసం వద్ద పోలీసులను భారీగా మోహరించారు.





**రాష్ట్ర నాయకులు ర్యాకల శేఖర్ గౌడ్**

## పాలన చేత కానీ సీఎం రేవంత్ రెడ్డి

మనోహరాబాద్, ఫిబ్రవరి 1 (ప్రజాస్వరం) : మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో భాగంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి నోటీస్ జారీ చేయడం పట్ల, సిట్ విచారణ ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ర్యాకల శేఖర్ గౌడ్ తీవ్రంగా కండించారు. మనోహరాబాద్ మండలం కాళ్లకల్ లో మండల బీఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షులు రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డికి పరిపాలన సాధ్యం కాక, కెసిఆర్ ను కేసీఆర్ కుటుంబాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నాడు అన్నారు. రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనలో తెలంగాణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనవసరమైన విచారణల పేరుతో కేసీఆర్ను ఇబ్బంది పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉద్రుతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మహేశ్వర్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇంద్ర సేన యాదవ్, మాజీ ఉప సర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు వర్గాంటి రాజశేఖరరెడ్డి, గుజ్జుల స్వామి, మాజీ వార్డు మెంబర్ వెంకట్ యాదవ్, సీనియర్ నాయకులు మహ్మద్ అజాం, శ్రీధర్ చారీ, నరేందర్ గౌడ్, సెలవుద్దీన్, ఈశ్వరయ్య, బిక్షపతి, రాజు, ముజ్జా, దానయ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.




## రామ్ చరణ్, ఉపాసన దంపతులకు కవలలు జననం

**ఒక మగబిడ్డ, ఒక ఆడబిడ్డ ..**

**తల్లీ బిడ్డలు ఆరోగ్యం బాగుంది : చిరంజీవి**





హైదరాబాద్, ప్రజాస్వరం

నటుడు రామ్‌చరణ్–ఉపాసన దంపతులకు కవల పిల్లలు జన్మించారు. ఈ నేపథ్యంలో ప్రముఖ సినీనటుడు చిరంజీవి మీడియాతో మాట్లాడారు. చాలా సంతోషంగా ఉందని చెప్పారు. రామ్‌చరణ్–ఉపాసన దంపతులకు శనివారం రాత్రి కవలలు జన్మించారన్నారు. . దీంతో కొణిదెల, కామినేని కుటుంబాలు సంతోషంగా ఉన్నాయన్నారు. ఆ భగవంతుడి దయ, హనుమాన్ కృపతో ఒక మగబిడ్డ, ఒక ఆడబిడ్డ జన్మించారన్నారు. ఉపాసనతో పాటు బిడ్డలిద్దరూ చాలా ఆరోగ్యంగా ఉన్నారన్నారు.. మా ఇంట శుభం కలగాలని ఎక్కడెక్కడి నుంచో కోరుకున్నారని, అభిమానులు దీన్ని పండుగలా భావిస్తున్నారని, వారి ఆనందానికి అవధుల్లేవని, అందరికీ ధన్యవాదాలు'' అని చిరంజీవి అన్నారు.